తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
20 డిసెంబర్ 2025
పేజీలు : 10
Follow :





# దళారులకు పూజ్యం
# రైతన్నలకు అవమానం

- డీసీఎం వాహనాల్లో తీసుకొచ్చే పత్తికి ఫస్ట్ ప్రియార్టీ
- రైతుల తెచ్చే పత్తికి అగచాట్లు
- పడిగాపులు కాస్తున్న రైతన్నలు
- బ్లాక్ మెయిల్ చేస్తున్నారని నిందలు వేస్తున్న మిల్లు యజమాన్యం

**అచ్చంపేట డిసెంబర్ 19 (జనం సాక్షి)**
నియోజకవర్గంలోని లలిత ఉమామహేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు టాక్టర్లలో తీసుకొచ్చిన పత్తికి నాణ్యత, ప్రమాణ లోపాల పేరిట సీసీఐ అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లపై చిన్నచూపు చూస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దళారులు డీసీఎం వాహనాల్లో తీసుకొచ్చే పత్తికి మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫస్ట్ ప్రియార్టీ ఇస్తూ చకచకా అన్‌లోడింగ్ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. దీంతో పదుల సంఖ్యలో రైతుల టాక్టర్లు మిల్లుకు బయటే పడికాపులు కాస్తూ నిలిచిపో యాయి. రైతులతో పాటు మహిళలు కూడా సీసీఐ సెంటర్ వద్ద గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మిల్లు యాజమాన్యం రైతులను లోపలికి అనుమతించకుండా అడ్డుకోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. దళారుల డీసీఎంలు మాత్రం వరుసగా లోపలికి వెళ్లి సులభంగా పత్తిని విక్రయిస్తుండగా, రైతుల టాక్టర్లు గేటు బయటే పడికాపులు కాస్తున్న దృశ్యం కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. చిన్న సన్నకారు రైతులను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తూ, మిల్లు యాజమాన్యం, సీసీఐ అధికారులు, దళారులు కుమ్మక్కై వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. కనీసం కాటన్ మిల్లు పరిసరాల్లో త్రాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దళారులు కాటన్ మిల్లులో సోయగాలు చేస్తుంటే, రైతులు మాత్రం గేటు బయట నిరీక్షణ కొనసాగిస్తున్న దుస్థితి ఈ సీసీఐ సెంటర్ వద్ద నెలకొంది. ఈ పరిస్థితిపై *మిగతా 7లో..*


**రెండు రోజులుగా పడిగాపులు**



రెండు రోజులుగా పడిగాపులు కాస్తున్నామని ప్రశ్నిస్తే దాడికి దిగుతూ, పత్తి నాణ్యత లేదంటూ "మీ బండి దింపుకోము... పో ఇంటికి వెళ్లిపో" అంటూ మమ్మల్ని అవమానిస్తున్నారని రైతు వాపోతున్నాడు. "ఇది మా మిల్లు, మా ల్యాండ్ : నీకేం పని" అంటూ మిల్లు యాజమాన్యం దాడులకు దిగుతుండట ంతో భయభ్రాంతులకు గురవుతున్నామని ఆ రైతు వేదన వ్యక్తం చేశాడు.

*- రైతు దాడ్ల నిరంజన్, అంకిరోనిపల్లి.*

**ఇబ్బందులు లేకుండా చూడాలి**



సీసీఐ కాటన్ మిల్లులో రైతులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పై అధికారులను కోరుతున్నాం. సిసిఐ కొనుగోలు నిరాకరిస్తే బయట రూ.4,500కు కింటలు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

*- రైతు వెంకట్ రెడ్డి, పలకపల్లి.*

# వనపర్తి నియోజకవర్గంలో 51% బీసీలకు టికెట్లు ఇచ్చాం

- వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీకి నష్టం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఏ.ఐ.సి.సి,పీసీసీ,క్రమశిక్షణ సంఘంకు ఫిర్యాదు చేస్తా



**వనపర్తి బ్యూరో డిసెంబర్19 జనంసాక్షి**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెన్నుపోటు రాజకీయాల వల్ల, కాంగ్రెస్ జండా మోసిన కార్యకర్తలకు నష్టం వాటిల్లిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నంది హిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం పరిధిలో ని 140 గ్రామపంచాయతీ స్థానాలకు ఇటీవల జరిగిన గ్రామసర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై ప్రజలు తమ సంతృప్తిని ఓటురూపకంగా తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను తమ మద్దతు తెలిపిన ఓటర్లకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సర్పంచి ఎన్నికల్లో, వనపర్తి నియోజకవర్గ పరిధిలో 51 శాతం బీసీలను బరిలో దించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో 35.09 శాతం పెరిగిందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15-20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాల కారణం గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని ఆరోపించారు. ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ హైకామాండ్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేగా నాపై, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి జారిప కోపం ఉంటే ప్రత్యేక్షంగా చూసుకోవాలని, కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ,జండా మోసిన కార్యకర్తలను టార్గెట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేసే వాళ్ళతీరును కాంగ్రెస్ పార్టీ మేధావులు, ప్రజలుగమనిస్తున్నారని, సీనియర్ నాయకులు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సి పల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సి లర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# '100 వీకెండ్ వండర్' పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్

**వనపర్తి బ్యూరో డిసెంబర్19 జనంసాక్షి**
జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫోటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధీర్ రెడ్డి తో కలిసి '100 వీకెండ్ వండర్స్' పోస్టర్ను ఆవిష్కరించారు.ఐటీ ఉద్యోగులు, *మిగతా 7లో..*



# జర్నలిస్టులపై అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలి

**పేట డిపో మేనేజర్ తీరుపై జర్నలిస్టు సంఘాల తీవ్ర ఆగ్రహం**

**నారాయణపేట డిసెంబర్ 19 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల మీడియా స్వేచ్ఛ హక్కులకు విఘాతం కలిగించిన అధికారులను వదిలే ప్రసక్తే లేదని, అక్రమంగా జర్న లిస్టులపై బనాయించిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా జర్న లిస్టు సంఘాలు గట్టిగా హెచ్చరించాయి. విద్యార్థులు చీకటి సమయం వర కు నారాయణపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో *మిగతా 9లో..*

# దళిత యువతి మృతి ఘటనపై కుటుంబ సభ్యులను కలెక్టర్ పరామర్శ

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 19(జనం సాక్షి ):** మూసాపేట మండలం వేముల గ్రామంలోఈ నెల 17 న జరిగిన యువతి కుమారి కొమిరే ప్రవళిక (22 సంవత్సరాలు) అత్యాచార ఘటన అనంతరం మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యువతి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పడంతో పాటు, ఈ ఘటనను అత్యంత హేయమైనదిగా పరిగణిస్తున్నామని తెలిపారు. అత్యాచారం వంటి నేరాలకు పాల్పడిన నిందితునిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని, త్వరితగతిన శిక్ష పడేలా ప్రభుత్వం తరపున



అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, ఆర్.డి. ఓ నవీన్ తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కానుగుల జోగయ్య

**వెల్దండ డిసెంబర్ 18 ( జనం సాక్షి ) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సిమ్ముల హంసమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెల్దండ మండల బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని జోగయ్య బరోసా కల్పించారు.ఈ కార్య క్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ చలిచిమల నిరంజన్,మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్,12 వ వార్డు మెంబర్ సిర్పనగండ్ల శేఖర్,కోట్ల శేఖర్,ఉడుత శేఖర్,కూన భాస్కర్,కట్ట అనిల్,పిల్లి శ్రీను, మదిరం మల్లేష్,ఈదులపల్లి జగన్,జోగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

**- సర్పంచ్ కున్సి మ్యాకల్ సురేష్**

**కృష్ణ, డిసెంబర్ 19 (జనం సాక్షి):**



పంచాయితీ ఎన్నికల్లో అభిమానంతో కున్సి గ్రామ సర్పంచ్‌గా 512 మెజారిటీతో అద్భుతమైన విజయాన్ని ఓటు వేసిన కున్సి గ్రామ ప్రజలకు అందరికీ, సర్పంచ్ గా ఎన్నికైన మ్యాకల్ సురేష్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా యువత గెలుపు కోసం అందరూ చాలా కష్టపడి పని చేసి గ్రామానికి నూతన యువ నాయకుని అందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గ్రామ ప్రజలు,యువతకు అధికారం ఇస్తేనే ఊర్లో మార్పు అనేది వస్తుందని గట్టి నమ్మకంతో విజయాన్ని అందించారని అన్నారు. ప్రజల విశ్వాసం మమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మ్యాకల్ సురేష్ తరపున బిఆర్ఎస్ నాయకులకు, గెలిపించిన మతదారులకు, అందరికీ మ్యాకల్ భీమ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## హిందూపూర్ సర్పంచ్ ఉపసర్పంచ్‌లను సన్మానించిన బీజేపి, బిఆర్ ఎస్ నాయకులు

**కృష్ణ డిసెంబర్ 19(జనం సాక్షి):**
క్రిష్ణ మండలం హిందూపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోర్బన్ అశ్విని మహేష్, ఉపసర్పంచ్ వాకిటి బాబును శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా పూల మాలతో ఘనం గా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ,బిఆర్ ఎస్ నాయకు లు కార్యకర్తలు సమన్వయంతో కష్టపడి పని చేసి గెపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహం తో ఇరు పార్టీల వారు సమన్వయంతో కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీకే కిష్టప్ప, ఉప్పరి తిప్పన్న, ఆంజనేయులు,ప్యాట్ల సిద్దప్ప, గుండెల లక్ష్మణ్, గౌరీశంకర్,హనమేష్,బస్వరాజ్, శరణప్ప, కిరప్ప, శ్రీనివాస్ లు గుండెల మహేష్,మ్యాకల యల్లప్ప, ఉప్పరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధలా పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయం

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం**
- **బిరెస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 19 జనంసాక్షి**
అబద్ధలా పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయమని,స్థానిక సంస్థల ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవం మొదలైందని,బిఅరెస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అన్నారు.
వనపర్తి జిల్లా కేంద్రంలో ని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అలివికాని,ఆచరణ సాధ్యం కాని 420హామీలు,6గ్యారంటీలు ఇచ్చి అమలు చేయలేక ప్రజల తీవ్ర వ్యతిరేకతకు గురైనారని,విమర్శించారు. నిశ్శబ్ద విప్లవం ద్వారా ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీని,కె.సి.ఆర్ ని ఆదరించారని, ఇది తట్టుకోలేని ఎమ్మెల్యే అసహనంతో ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చేవిధంగా మాట్లా డుతున్నారని దుయ్యబట్టారు. 59మంది సర్పం చులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

**రేవంత్ రెడ్డిది ప్రచార ఆర్భాటం**
**– జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

రేవంత్ ప్రజాధనాని,తన ప్రచార ఆర్భాటం కోసం 3000కోట్లు దుబారా చేశారని,అందాల పోటీలకు, తెలంగాణ సమ్మిట్,డిల్లీ పర్యటనలకు,ప్రజా పరిపాలన ప్రచారం కోసం,ఫుట్ బాల్ స్టేడియం కోసం ప్రజాధనాన్ని వాడి సంక్షేమ పథకాలు బంద్ పెట్టినారని, వాకిటి శ్రీధర్ ఆరోపించారు. కె.సి.ఆర్ హయాములో 135గ్రామ పంచాయతీలకు గాను 122పంచాయితీలు గెలిపించి ప్రజల హృదయాలలో నిలిచారని, రేవంత్ పాలనలో వైఫల్యం చెందినందుకే 50శాతం పంచాయతీలకు పరిమితమైనారని ఎద్దేవా చేశారు.ప్రజలు కె.సి.ఆర్ సుస్థిర పాలన నిరంజన్ రెడ్డి ప్రజాపాలన కోరుకుంటున్నారని అన్నారు.క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే సొత్తు కాదని,బి.ఆర్.ఎస్ సర్పంచులు నీ గేటు కూడా తొక్కరన్నారు.

**రాబోయే బి.ఆర్.ఎస్ ప్రభంజనములో ఎమ్మెల్యే కొట్టుకుపోవడం ఖాయం**
**– మాజీ ఎంపిపి కృష్ణా నాయక్**

ఎమ్మెల్యే ఎన్ని అరాచకాలు, ప్రలోభాలు,దౌర్జన్యాలకు పాల్పడినా ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా నిలిచి 59మంది సర్పంచులను గెలిపించినారని కృష్ణా నాయక్ విమర్శించారు.నిరంజన్ రెడ్డి కట్టించిన క్యాంపు కార్యాలయంలో ఉంటూ బి.ఆర్.ఎస్ సర్పంచులను గేటు తొక్కనీయని అంటావా నిన్ను గేటు బయటికి గెంటే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు.

ఘనపురం మండలం సమావేశంకు,తులం బంగారం,మహిళలకు 2500,వృద్ధులకు 4000,వికలాంగులకు 6000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా ఇచ్చిన తర్వాతనే రావాలని డిమాండ్ చేశారు.

రెండేండ్లలో ఎమ్మెల్యే చేసింది ఏమీలేదని, ఇంకా మూడేండ్లలో ఏమి చేయలేరని,ప్రజలు గుర్తించారని,ఇప్పటికైనా ప్రతిపక్షాలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,పెబ్బర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రీస్వామి,నాయకులు రాళ్ళ.కృష్ణయ్య,ఎద్దుల. సాయి కుమార్, స్టార్.రహీమ్,జోహెబ్ హుస్సేన్ చిట్యాల.రాము,రామకృష్ణ పాల్గొన్నారు.




## విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచడానికి టాలెంట్ టెస్ట్

**ఉజ్వల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్**

**సదాశివపేట డిసెంబర్ 19 (జనం సాక్షి)**
విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని, ప్రతిభను ప్రోత్సహించడానికి టాలెంట్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని ఉజ్వల కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కళాశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి 25 ర్యాంకుల విద్యార్థులకు ఉజ్వల కళాశాలలో ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. అలాగే 25వ ర్యాంకు నుండి 50 వరకు విద్యార్థులకు కళాశాల ఫీజులో 50% డిస్కౌంట్, 51 వ ర్యాంక్ నుండి 100వ ర్యాంకు విద్యార్థులకు 25% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు అమరేందర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థుల కోసం సిఎం ఓవర్సీస్ స్కీమ్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు చేసుకోండి

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 19 (జనం సాక్షి):**
మైనార్టీ విద్యార్థులు సిఎం ఓవర్సీస్ స్కీమ్ కింద స్కాలర్ షిప్ కోసం ఈ నెల 20 నుండి జనవరి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ అధికారి ఎం ఎ. రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ నిర్వహించిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఫాల సీజన్ 2025 కింద, విదేశాలలో ఉన్నత విద్య పోస్ట్ గ్రాడ్యుయేటీ ,పిహెచ్‌డి చదువుతున్న మైనారిటీ విద్యార్థుల ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, యుకె, ఆస్ట్రియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి విదేశీ దేశాల గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలలో 1.07.2025 నుండి 31.12.2025 వరకు పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పిహెచ్‌డి అధ్యయనాలలో ప్రవేశం పొందిన, ప్రభుత్వ అర్హత నియమాలన్నింటినీ నెరవేర్చిన అర్హతగల అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో www. telanganaepass. cgg.gov.in సమర్పించవచ్చని ఆయన అన్నారు. అర్హులైన అభ్యర్థులు 19.01.2026 సాయంత్రం 5.00 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించవచ్చని శంకరాచారి తెలిపారు. తరువాత, దరఖాస్తు హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలు/ధృవపత్రాలను 20-




02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ, నారాయణపేటకు సమర్పించండి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ. 20 లక్షలు, రూ. 60,000 వన్-వే విమాన ఛార్జీ (లేదా వాస్తవ ఛార్జీ, ఏది తక్కువైతే అది) ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. పత్రాల పరిశీలన సమయంలో నకిలీ సర్టిఫికెట్లు ఉంటే అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వయస్సు, విద్యార్హత, వార్షిక ఆదాయం, ఇతర ముఖ్యమైన వివరాలతో సహా పథకం, అన్ని వివరాల కోసం, వెబ్‌సైట్‌ను సందర్శించండి. నారాయణపేట లో అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి.రషీద్ మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ని సంప్రదించాలని కోరారు.

# విపత్తు సమయంలో అవసరమైన సేవలు

గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ








**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 19 (జనం సాక్షి)**
ఏదైనా విపత్తు సమయంలో ప్రజలకు అవసరమైన సేవలందించేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలో సంబంధిత అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు, ఎన్ డిఎంఎ డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరేన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు.

వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల,విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌర సరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గద్వాలలోని ఐడిఓసి వీడియో కానారేన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో గుర్రంగడ్డ గ్రామం చుట్టూ కృష్ణా నదికి వరద ఎక్కువగా వచ్చే సమయంలో బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండవని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి గ్రామస్తులను ముందుగానే అప్రమత్తం చేయడంతో వారికి కావలసిన నిత్యవసర సరుకులు సమకూర్చు కోవడం జరుగుతుందన్నారు. విపత్తు నిర్వహణ సమయంలో జిల్లాలో ఎస్ డిఆర్ఎఫ్ తో పాటు పదవ బెటాలియన్ పోలీస్ బ ృందాలు అప్రమత్తంగా ఉంటున్నాయన్నారు. మిగిలిన లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ అవసరమైన సహాయక చర్యలు తీసుకునేందుకు క ృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఆర్అండ్ బి ఈఈ ప్రగతి, జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, ఇరిగేషన్ డిప్యూటీ ఎస్ఈ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌కు వాస్విక్ ఫౌండేషన్ విరాళం



**టేక్మాల్, డిసెంబర్ 19 (జనం సాక్షి)**
టేక్మాల్ మండల పరిధిలోని దాదాయి పల్లి గ్రామానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కుమార్ నిడిగొండ దాదాయ పల్లి గ్రామ సర్పంచ్ దేశ్పాండే నరసింహారావుకు వాటర్ ప్లాంట్ నిర్మాణానికి విరాళం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఆత్మీయ మిత్రుడు నరేష్ కుమార్ మా గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే గొప్ప సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, గ్రామ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయి అన్నారు.గ్రామ సంక్షేమం, ప్రజల మేలు కోసం ముందుండి పనిచేస్తున్న నరేష్ కుమార్ వాస్విక్ ఫౌండేషన్‌కు దాదాపల్లి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## 21న షూటింగ్ బాల్ జట్లను ఎంపిక



**మక్తల్, డిసెంబర్ 19 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఆదివారం మక్తల్ సాయి జ్యోతి ఉన్నత పాఠశాల నారాయణపేట జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ మహిళల, పురుషుల షూటింగ్ బాల్ జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్. రమేష్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కావున క్రీడలలో ఆసక్తిగల రెండు జిల్లాల బాలురు, బాలికలు, పురుషులు, మహిళలు ఆధార్ కార్డ్, బోనో ఫైడ్, క్రీడా దుస్తుల ధరించి హాజరు కావాలని కోరారు. జిల్లా స్థాయిలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 24 నుండి 26 వరకు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, అన్నారం షరీఫ్ గ్రామంలో జరుగు రాష్ట్రస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని తెలిపారు. రెండు జిల్లాల సీనియర్ షూటింగ్ బాల్ పోటీలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ప్రారంభిస్తారని ఎస్. రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. అడమ్స్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి బి. పుష్ప పి ఈ టి, కోశాధికారి రవి పిఈటి పాల్గొంటారని రమేష్ తెలిపారు.



# 101 టెంకాయలు కొట్టి దేవుని మొక్కుబడి తీర్చుకున్న సర్పంచ్ కె.భగవంతు

**మల్దకల్ డిసెంబర్ 19 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామ సర్పంచ్ కె భగవంతు కుటుంబ సమేతంగా, గ్రామస్తులు వార్డు సభ్యులు కలిసి శుక్రవారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తమ మొక్కుబడిని 101 టెంకాయలు కొట్టి స్వామివారికి మొక్కుబడి చెల్లించారు. అనంతరం దేవాలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. కుమారుడు తిరుమల్ సర్పంచ్ భగవంతు గెలుపొందితే స్వామివారికి మొక్కుబడి చెల్లిస్తానని అనుకోగా దేవుని దయవల్ల ఆయన సర్పంచ్ గా గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, భాస్కర్ గౌడ్,మెహబూబ్ వలి, కృష్ణారెడ్డి, బుచ్చిరెడ్డి,తోపాటు వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, బుడ్డన్న, జయన్న,చిన్న బుచ్చన్న, దేవమ్మ, కృష్ణవేణి, బిసన్న, కోటి గౌడ్, పోలే గౌడ్, కిష్టప్ప,కర్ణ,మల్లప్ప,రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేదిక్ మాథ్స్ చదువుల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన నూతన సర్పంచ్



**కొత్తపల్లి డిసెంబర్ 19 (జనం సాక్షి)**
శుక్రవారం రోజు కొత్తపల్లి మండలంలోని నిడిజింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణితం సులభంగా నేర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద వేదిక్ మ్యాథ్స్ కార్యక్రమాన్ని అమలు చేయ తలపెట్టింది. ఈ కార్యక్రమాన్ని నిర్జింత గ్రామ నూతన సర్పంచ్ శ్రీమతి సి రజిత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బి సుజాత ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఆర్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో వేదిక్ మ్యాథ్స్ డైరెక్టర్ మురహరి, గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు విజయ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అమావాస్య అన్నదానం



**తూప్రాన్ డిసెంబర్ 19( జనం సాక్షి):**
మున్సిపల్ కేంద్రమైన తూప్రాన్‌లో అమావాస్య అన్నదానం గత 40 నెలలుగా సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామని ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కొడిప్యాక నారాయణ గుప్త తెలిపారు. కోడి ప్యాక రాజమణి లక్ష్మీకాంతం తన తల్లిదండ్రుల పేరున అన్నదానం నిర్వహిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు గుప్త మాట్లాడుతూ అమావాస్య అన్నదానాన్ని గత 40 నెలలు నిరాటంకంగా నిర్వహిస్తున్నామని అన్నదానానికి సహకరించి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రుల పేరున పూర్వీకుల పేరున అన్నదానానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరిని కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆర్య వైశ్య మండల అధ్యక్షులు బుక్ అశోక్ పట్టణ అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ ఐవిఎఫ్ మండల అధ్యక్షుడు ఉప్పల అశోక్ గుప్తా వైశ్య సంఘం నాయకులు కోడి ప్యాక నాగరాజు గుప్త లక్ష్మణ్ రావు గుప్తా శ్రీనివాస్ వైశ్య సంఘం కోశాధికారి మాలే కుమార్ గుప్తా గంప రఘుపతి వైశ్య యూత్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గుప్తా ప్రధాన కార్యదర్శి సాగర్ గుప్తా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## గెలుపొందిన అభ్యర్థులకు బీఎస్పీ అభినందనలు



**మాగనూర్ డిసెంబర్ 19 (జనం సాక్షి)**
మక్తల్ అసెంబ్లీ పరిధిలో పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రతి ఒక్క వార్డ్ మెంబర్లు సర్పంచులు ఉప సర్పంచ్లకు బీఎస్పీ మక్తల్ అసెంబ్లీ అద్యక్షుడు కెవి నరసింహ ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. నియోజ కవర్గంలో నిలబడి ఈ సారి పంచాయితీ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధికంగా యువత పాల్గొన్నారన్నారు. యువత అన్ని రంగాలతో పాటు రాజకీయరంగంలో కూడా ముందుండాలని అన్నారు. అలాగే మొత్తం అసెంబ్లీ పరిధిలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు అధిక మొత్తంలో పాల్గొన్నారని తెలిపారు, రానున్న రోజుల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులు అన్ని జీపీ లలో పోటీ చేస్తారని తెలిపారు, త్వరలో జరగబో యే ఎంపిటిసి జడ్పిటిసి అన్ని స్థానాల్లో బహుజన సమాజ్ పార్టీ నాయకులు పోటీలో ఉంటారని తెలిపారు.

## తాగునీరు ఒకే - సాగునీరు లేదు రెండో పంటకు నీరు ఇవ్వలేవమని పి జెపి అధికారులు వెల్లడి

**- భావన భాస్కర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**




**శ్రీరంగాపూర్ డిసెంబర్ 19 జనం సాక్షి :** పిజెపి ఎల్ఎంసి రాబోయే రబీ యాసంగి సీజన్ 2025 26 కి నీటిపారుదల ప్రయోజనాల కోసం నీరు ఇవ్వడం సాధ్యం కాదని సంబంధిత అధికారులు భావన భాస్కర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జూరాల ఆయకట్టులో తగినంత నీరు లేకపోవడం వల్ల వనపర్తి జిల్లాలో పెబ్బేరు ,శ్రీరంగాపూర్ ,వీపనగండ్ల ,మండలాలకు లోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ కింద 2025. 26 సంవత్సరానికి రబీ యా సంగి పంటకు నీటిపారుదల ప్రయోజనం కోసం నీరు ఇవ్వడం సాధ్యం కాదని తెలియజేశారు. ప్రధాన ప్రాధాన్యత మిషన్ భగీరథ పూర్వక్ మండలాలు వివిధ పట్టణాలకు తాగే నీటి సరఫరాపై విషయాన్ని రబీ యాసంగి పంట సీజన్కు నీరు ఇవ్వలేమని, రెండవ పంటకు వేసుకునుటకు వ్యవసాయ రైతులు వెళ్ళవద్దని శ్రీరంగాపూర్ పెబ్బేరు వీపనగండ్ల మండలాల తాసిల్దారులకు గ్రామా లలో టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని తాసిల్దార్లకు సర్కులర్ విడుదల చేశారు.

## మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్

**- మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు**

**తూప్రాన్ డిసెంబర్ 19 జనం సాక్షి**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా బుకింగ్ యాప్ ధోరణి యూరియా తీసుకోవాల్సి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి గంగమల్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతుల కావాల్సిన యూరియాను ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకునే సౌకర్యం ఉంటుందని యూరియా ని బుక్ చేసుకోవడానికి పట్టా పాసు బుక్ ఆధార్ కార్డ్ అవసరం ఉంటుందని చెప్పారు. నేటి నుండి ఈ యాప్ ప్రారంభమవుతుందని జాబ్ ద్వారా మాత్రమే యూరియా ఇస్తారని లేనిచో యూరియా ఇవ్వరని తెలిపారు రైతులు యూరియా అవసరమున్న రైతులు మొబైల్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌లో బుక్ చేసుకున్న వారు మాత్రమే యూరియా కొనుగోలు చేయగలుగుతారు. ఈ యాప్ మొబైల్ ప్లే స్టోర్‌లో డౌన్లోడ్ చేసుకుని యూరియా బుక్ చేసుకోవాలని సూచించారు.




# అంటువ్యాధులపై నిరంతరము నిఘా (సర్విలేన్స్)

- ఐహెచ్ఐపి పోర్టల్‌పై శిక్షణ
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 19 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ ప్రైవేట్ క్లినిక్, హాస్పిటల్స్, నర్సింగ్ హెూమ్స్, డయాగ్నస్టిక్ సెంటర్స్‌లలో అతి ముఖ్యమైన 35 రకాల అంటు వ్యాధులను గుర్తించినప్పుడు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇనార్మేషన్ ప్లాట్ ఫామ్ పోర్టల్‌లో తప్పకుండా ఎంట్రీ చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ ప్రవేట్ ఫెసిలిటీ డాక్టర్లకు సూచించారు. తేదీ 19/12/2025 శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటులోని మినీ సమావేశం మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేటు క్లినిక్లు, హాస్పిటల్స్, నర్సింగ్ హెూమ్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్ ల నిర్వాహకులకు ఐహెచ్ఐపి పోర్టల్ లో అంటు వ్యాధుల వివరాలను ఎలా ఎంట్రీ చేయాలో శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, ఇకనుంచి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలతో పాటుగా ప్రైవేట్ ఫెసిలిటీ నిర్వాహకులు వారి కేంద్రాలలో టైఫాయిడ్, అతిసార రక్తవీరేచనాలు, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, తట్టు, తీవ్ర శ్వాసకోశ వ్యాధులు తదితర 35 రకాల అంటువ్యాధులను గుర్తించినప్పుడు ఆ రోగుల వివరాలను ఐహెచ్ఐపి పోర్టల్‌లో ఎంట్రీ చేయాలని, దీనివలన ఆ వ్యాధిగ్రస్తుల ఇంటి కుటుంబ సభ్యులకు, పరిసరాలలో వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం వలన అంటూ వ్యాధులను అరికట్ట వచ్చని ప్రధాన ఉద్దేశంతో ఈ ఐ హెచ్ ఐ పి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్, ఎపిడమియాలజిస్ట్ డాక్టర్ ప్రవల్లిక, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిడిఎం నవీన, ఎం పి హెచ్ ఈ ఓ కోట్ర నిరంజన్, వివిధ ప్రైవేట్ ఆరోగ్య కేంద్రాల, డయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్

**- బివైద్యాధికారి అప్రోచ్ బాష**



**మాగనూర్ డిసెంబర్ 19 (జనం సాక్షి)** : మహిళలో గర్భాశయ క్యాన్సర్ రాకుండా నియంత్రించేందుకు వ్యాక్సిన్ వేసుకోవాలని మండల వైద్యాధికారి అప్రోచ్ భాష తెలిపారు. శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హుమన్ పాపిలోమా వ్యాక్సిన్ గురించి శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్స రాలు వయసు గల అమ్మా యిలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్ వేయ డం వల్ల వాళ్లకు భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు పని చేస్తుందని తెలిపారు. పిహెచ్‌సి సిబ్బంది నాని తేజస్విని,సంతోషి,వెంకటేష్ గౌడ్, యాదమ్మ,నర్సులు, ఆశా కార్యకర్తలు, ఫార్మసిస్టులు, రఘు, గోపాలకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే రాజేష్ రెడ్డికి ముస్లిం కృతజ్ఞతలు





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 19 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ ముందు నుంచి డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. సుమారు 16 ఎకరాలలో విస్తరించి ఉన్న ముస్లింల ఖబ్రిస్తాన్ లో వర్షపు నీరు నిలుస్తూ ఎవరైనా మృతి చెందితే వారి అంతక్రియలు చేపట్టడానికి తీవ్ర ఆటంకంగా మారింది. గతంలో నీరు బయటకు వెళ్లే దారులు ఉన్న క్రమక్రమంగా ఆ దారులు మూసి దుకాణాలుగా ఏర్పాటు చేయడం వల్ల ఖబ్రస్తాన్‌లోని సమాధుల మధ్య నీరు నిలుస్తుంది. దీనికి తోడు వక్ఫ్ కాంప్లెక్స్ దుకాణాలలోని హెూటల్లు ఇతర వ్యాపారులు డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుభాష్ చికెన్ సెంటర్ పక్కన నీరు వెళ్లడానికి డ్రైనేజీ ఉన్న నిర్వహణ లోపం కారణంగా అది మూసుకుపోయి నీరు వెళ్లే దారి లేక సమాధుల మధ్య నీరు ఇంకి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముస్లిం సంఘాల బాధ్యులు, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు, ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డిల ద ృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి శ్రీపురం రోడ్డు చౌరస్తా నుంచి సుభాష్ చికెన్ సెంటర్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఇట్టి పనులను మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం ప్రారంభించారు. డ్రైనేజీ నిర్మాణం కోసం సహకరించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో పాటు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడు నాసర్ మోహియోద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు నాగర్ కర్నూల్ పట్టణ ముస్లింలు, వక్ఫ్‌కాంప్లెక్స్ టెనెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

# పైసా పైలంతో మోసాలకు బ్రేక్



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 19 (జనం సాక్షి)**
ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమాల్లో భాగంగా మూడవ వారం పైసా పైలం అనే ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఆదేశాల మేరకు సెక్యూరిటీ ఎస్సై, రవి ప్రకాష్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ ఎస్సై మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, యూపీఐ ఫ్రాడ్‌లు, ఓటీపీ మోసాలు, నకిలీ కాల్స్, లింకుల ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులపై స్పందించవద్దని, ఎవరికి అయినా ఓటీపీ లేదా బ్యాంకు వివరాలు తెలియజేయడం వల్ల ఆర్థిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్పష్టంగా వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, సామాన్య ప్రజలు లక్ష్యంగా మారుతున్నారు. ప్రతి రూపాయి కష్టం సంపాదన. తెలియని కాల్స్, లింకులు, ఓటీపీలు మీ ఆర్థిక భద్రతకు ప్రమాదకరం. పోలీసుశాఖ ప్రజల రక్షణకు ఎప్పుడూ ముందుంటుంది. 'పైసా పైలం' ద్వారా ప్రతి ఒక్కరిలో సైబర్ చైతన్యం పెరగాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లు మాత్రమే కాకుండా, వారి ద్వారా ప్రయాణించే ప్రజల్లో కూడా సైబర్ భద్రతపై అవగాహన పెరుగుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో) నుంచి అందిన సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేసి ఆటోలపై అతికించి, ప్రయాణికులు,సామాన్య ప్రజల్లో సైతం సైబర్ మోసాలపై అవగాహన పెంపొందించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఆటో డ్రైవర్లలో సైబర్ చైతన్యం సైబర్ ఎస్సై రవిప్రకాష్**

**మూడవ వారం ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో సైబర్ భద్రతకు పెద్ద అడుగు**

**టీజీ సిఎస్‌బి సైబర్ పోస్టర్లతో ప్రజలకు ప్రత్యక్ష అవగాహన**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాలతో అవగాహన కార్యక్రమం**



# చండీ హెూమంలో బలగం వేణు



**జడ్చర్ల, డిసెంబర్ 19 (జనంసాక్షి):**
జడ్చర్ల సమీపంలోని దేవునిగుట్టతండ మార్గంలో ఉన్న శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో శుక్రవారం అమావాస్య పురస్కరించుకుని సిని దర్శకుడు, జబర్దస్త్ నటుడు బలగం వేణు శ్రీలత దంపతులు చండి హెూమం నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి కృష్ణా నందగిరి స్వామి నేతృత్వంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, గణపతి పూజలు చేసిన అనంతరం చండీ హెూమంలో పాల్గొన్నారు. లోకకళ్యాణార్థం, సినీ పరిశ్రమ బాగుండాలని హెూమం జరిపించినట్లు వేణు వెల్లడించారు. ఆయనతో పాటు లక్ష్మీప్రసాద్ శాంతి దంపతులు హెూమంలో కూర్చు న్నారు. హెూమం పూర్ణాహుతి సమర్పించిన అనంతరు అన్నదానం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బుక్క నారాయణ, సంజీవ్, భక్తులు పాల్గొన్నారు.

# క్షమించే తత్వాన్ని ప్రపంచానికి తెలిపిన గొప్ప వ్యక్తి జీసస్

**అచ్చంపేటలో క్రిస్టియన్ భవనానికి స్థలం కేటాయిస్తా**

**సెమీ క్రిస్మస్ వేడుకల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**అచ్చంపేట డిసెంబర్ 19 (జనం సాక్షి)**
మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను సెమీ క్రిస్మస్ ఆర్గనైజేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలం గాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. తాసిల్దార్ సైదులు పర్యవేక్షణలో నిర్వాహన చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణహాజరై మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి నీ పరిచయం చేసిన గొప్ప వ్యక్తి జీసస్ అని ఆయన చూపిన మార్గం, ప్రతి పాపిని కూడా క్షమించాలనే దయ గుణం ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు. అలాగే నాకు ఏ మతం కాదని అన్ని మతాలు సమానమని, క్రీస్తు చూపిన ప్రేమ ఆదరణ చాలా గొప్పదన్నారు. అచ్చంపేట పట్టణంలో వచ్చే ఏడాది నాటికి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం స్థలం, భవనం ఏర్పాటు చేయిస్తానని అందుకోసం రూపాయలు కోటి మంజూరు చేస్తామని అన్నారు అలాగే నియోజ కవర్గంలో ఎక్కడైనా చర్చీలు అసంపూర్తిగా ఉంటే వాటిని ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు తగిన నిధులు ఏర్పాటు చేస్తారని అందుకు నివేదికలు ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం మైనార్టీ వెలేరే ద్వారా




రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి రూ.30 వేల క్రిస్మస్ పారితోషకం అందజేస్తుందన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ప్రధాన వక్తగా ప్రసంగికులు బ్రదర్ సునీల్ వర్ధన్ దైవ సందేశం అందజేశారు. అనంతరం క్రిస్మస్ కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేశారు. అలాగే ప్రతి దైవ సేవకుడికి ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,, కాశన్న యాదవ్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన పాస్టర్లు దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా వాహనాల రాకపోకలు... ప్రమాదాల బారిన ప్రజలు



**రాజాపూర్, డిసెంబర్ 19(జనంసాక్షి) :**
బాలానగర్ నుండి జడ్చర్ల వరకు జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 హైవే పై గ్రామాల కూడలిలలో వాహనాల రాకపోకలతో, ప్రజలు రోడ్డు దాటల ంటే కష్టతరంగా మారింది. కాని రంగారెడ్డిగూడ, రాజాపూర్, ముదిరెడ్డి పల్లి గ్రామాల మధ్యన బారీ వాహానాలు రోడ్డు పై గంటల తరబడి నిలబెట్టడం, ఇష్టానుసారంగా వ్యతిరేక దిశలో బారి కంటైనర్లు, లారీలు రాకపోకలు జరుపుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ వ్యతిరేక దిశలో వాహనాలు రావడంతో ముఖ్య కూ డలిల దగ్గర ద్విచక్ర వాహనదారులు, బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ప్రజలు అంటున్నారు. హైవే 44 పై రోడ్డు పనుల నిర్వహస్తున్నప్పుడు అరకిలోమీటరు దూరం లో సూచికబోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి మద్య లో మొక్కలు, గడ్డి కటింగ్ చేసేటప్పుడు, డివైడర్ మరమ్మత్తు చేసే సమయంలో కొంత దూరంలో సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో చాలా చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటి పనులు నిర్వహి స్తున్న సమయంలో అరకిలోమీటరు దూరంలో సూచికబోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# భక్తులకు అన్నదానం

**మల్దకల్ డిసెంబర్ 19 (జనంసాక్షి)**
మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీక ృష? స్వామి దేవస్థానం వద్ద అమావాస్య శనివారం రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండాఆలయ ఈవో పురందర ఆధ్వర్యంలో దాతలనుండి ఇచ్చిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి దాతలు ఇచ్చిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్నదాతఅమరవాయి గ్రామ నివాసి అయిన మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి దంపతులు స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ హరి శంకర్ రెడ్డి, శ్రీకృష్ణ స్వామి అర్చకులు కృష్ణయ్య, పాండు, అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్సీ చేజారిన..

# సర్పంచిగా విజయం

**- సర్పంచు రజాక్‌ను ప్రశంసిస్తున్న ప్రజలు**

**మానవపాడు, డిసెంబర్ 19 (జనం సాక్షి)**
పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చునని మానవపాడు మండలం పెద్ద పోతులపాడు కు చెందిన రజాక్ నిరూపించారు. బీఈడీ పూర్తి చేసిన ఆయన రెండుసార్లు డీఎస్సీ రాసి కేవలం 0.3, 0.5 మార్కుల స్వల్ప తేడాతో ఉపాధ్యాయ ఉద్యోగాన్ని కోల్పోయిన అయన అధైర్య పడకుండా సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచారు. బీసీ రిజర్వుడు స్థానమైన పంచాయతీ ఎన్నికల్లో పెద్దపోతులపాడు గ్రామం నుంచి సర్పంచ్‌గా పోటీ చేసి గెలుపొం దారు. ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ గ్రామ పెద్దలు, వైపీ రవి రెడ్డి మద్దతుతో, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి కృషితో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సేవ చేయడానికి నాకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ తోడుగా అండగా నిలుస్తానని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని అయన అన్నారు. గ్రామస్తులు ఏ సమస్యలో ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేందుకు క ృషి చేస్తానని ఆయన విజ్ఞప్తి చేశారు.



# లోక్ అదాలత్ ద్వారనే సత్వర న్యాయం : ఎస్పి వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 19(జనం సాక్షి):**
వివాదాలు అనేవి పెంచుకో వాలనుకుంటే జీవితకాలం కొనసాగు తాయి. ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే అప్పుడే సమసిపోతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ -21న కోస్గి కోర్టు, నారాయణ పేట జిల్లా కోర్టులలో “జాతీ య మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేగా కక్షిదారులకు పోలీసులు అందుబాటులో ఉంటారని ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన



నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వ ృధా చేసుకో వద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికా రులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.



## దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**మల్దకల్ డిసెంబర్ 19 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా కాకతీయ స్కూల్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు హాజరై పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతారాం రెడ్డి, చంద్రశేఖరరావు,డైరెక్టర్ రాముడు,దామ మురళి,భక్తులు పూజారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా దేవాలయంలో హరికథ గానాన్ని గావించారు. ఆంజనేయులు భాగవతార్, హార్మోనిస్టు సుధాకర్, తబలిస్ట్ జడలయ్య సహకారం అందించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు - కానుగుల జోగయ్య



**వెల్దండ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య మ ృతుని కుటుంబాన్ని పరామర్శించి సత్తయ్య మృతదేహానికి పూలమా లతో నివాళులు అర్పించడం జరిగింది. కుటుంబం అధైర్య పడకుండా ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చలి చీమల నిరంజన్, మాజీ ఎంపిటిసి లింగం, 12వ వార్డు మెంబర్ సిర్సనగండ్ల శేఖర్ బిజెపి నాయకులు రంగరాతి శ్రీశైలం, రంగయ్య ,బిఆర్ఎస్ నాయకులు కోట్ల శేఖర్, అంజయ్య, నారాయణరెడ్డి, కోట్ల శేఖర్, రేవల్లి రాజు పాల్గొన్నారు.

## గురుకులాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల టౌన్ డిసెంబర్19 జనంసాక్షి**
ఎర్రవల్లి : గురుకల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘీక సంక్షేను గురుకల పాఠశాల అయిజ ప్రిన్సిపాల్ కే. రామాంజనేయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ జనరల్ గురుకుల పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరక 2026-2027 సంవత్సరం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2025



డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురుకుల సంబందించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గం వరకు ఉంటుంది. ఆధార్ కార్డు,కులం,ఆదాయం ధృవపత్రాలను,పాస్ పోటో విద్యార్థి సంతకంను మీసేవా కేంద్రంలో ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలసిందిగా తెలయజేశారు.

## విదేశీ విద్య స్కాలర్షిప్‌కు దరఖాస్తులు

**- గద్వాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత**
**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 19 (జనం సాక్షి)**
విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనార్టీ విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా విభాగంలో పీజీ కోర్సులకు సంబంధించి జులై 1 నుండి డిసెంబర్ 31 వరకు అడ్మిషన్ పొందిన వారు మాత్రమే అర్హులని,అర్హులైన వారు ఆన్లైన్ వెబ్సైట్ https://telanganepass.chg.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలనీ అన్నారు. నివాస ధ్రువీ కరణ పత్రాలతో పాటు ఎస్ఎస్సి,ఇంటర్, డిగ్రీ, ఇతర ధృవ పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుం దనీ, దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ జనవరి 19 దరఖాస్తు చేసుకున్న విద్యా ర్థులు వారి హార్డ్ కాపీలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాల యం నందు 2026 ఫిబ్రవరి 20 లోపు సమర్పి ంచాలని, ఇతర వివరముల కోసం 809905 9007 నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**వెల్దండ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన రేవల్లి సత్తయ్య గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మృతుని కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీను,సీనియర్ నాయకులు మట్ట నాగేశ్వర్ గౌడ్,కొయ్యల పుల్లయ్య,ఎండి రషీద్, వార్డు నెంబర్ పురుషోత్తం చారి, ముదిగొండ రమేష్, వెంకటేష్,మారేపల్లి శ్రీను, రంగనాథం,



రేవల్లి దర్గయ్య,రేవల్లి రంగయ్య, కృష్ణముదిరాజ్, కాంగ్రెస్ యువ నాయకులు బడక రామకృష్ణ, గంగాపురం శేఖర్, గంగాపురం మల్లేష్, రేవెల్లి రాజు ,మట్ట భరత్ గౌడ్,ఎండి బాబా, ఎండి సమీర్, మట్ట మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి మట్ట వెంకటయ్య గౌడ్‌కి ఘనంగా సన్మానం



**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణవత్ శంకర్ నాయక్**

**వెల్దండ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**
వెల్దండ గ్రామ పంచాయతీకి నూతనంగా సర్పంచిగా ఎన్నికైన మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్‌ని ఎల్‌హెచ్‌పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ బాణావత్ శంకర్ నాయక్ వెంకటయ్య గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓయు జెఏసి నాయకులు బిక్షపతి నాయక్,బాబురావ్ నాయకులు,నర్సింగ్ నాయక్, విజేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జి శ్రీనివాసులు వర్ధంతిని జయప్రదం చేయండి : సిపిఎం

**అమరచింత జనం సాక్షి డిసెంబర్ 19**
మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ జి శ్రీనివాసులు 27వ వర్ధంతిని తేదీ



20. 12.2025 శనివారం రోజు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నాం కామ్రేడ్ జి శ్రీనివాసులు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఒకరుగా ఉన్నారు. కామ్రేడ్ శ్రీనివాసులు బీడీ కార్మికుల స్థితిగతులకు అధ్యాయనం చేస్తూ రోజువారీగా కార్మిక వర్గ అభ్యున్నతికి పాటు పాడేవాడు బీడీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ వేతనాల పెంపుకై పోరాటాలు చేసి బీడీ కార్మికుల గుండెల్లో నిలిచిపోయిన నాయకుడిగా ఈ ప్రాంతంలో ఎదిగాడు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతిని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్

**వెల్దండ డిసెంబర్ 19 (జనంసాక్షి) :**
వెల్దండ మండలం లోని నారాయణ పూర్ గ్రామానికి చెందిన నేనావత్ జిజా అనా రోగ్యంతో బాధపడుతూ గురువారం చనిపో యారు. ఈ విషయం తెలుసుకున్న తెలం గాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శిం చి 5000/- వేల రూపా యలు ఆర్థిక సహాయంగా అందజేశారు. మాజీ సర్పంచ్ అంజి నాయక్,నేనావత్ తారసింగ్, వార్డు సభ్యులు బాణావత్ శంకర్,పాత్లావత్ కృష్ణ, బాణావత్ సంతోష్,నాయకులు ఇస్లావత్ బాలు,మెండే శ్రీను తదితరులు ఉన్నారు.



# 21న హుస్నాబాద్‌లో సిద్ధిపేట జిల్లా స్థాయి జానపద సాంస్కృతిక జాతర

**హుస్నాబాద్ డిసెంబర్ 19 జనం సాక్షి:** ఈ నెల 21వ తేదీన హుస్నాబాద్‌లో సిద్ధిపేట జిల్లా స్థాయి జానపద సాంస్కృతిక జాతర నిర్వహించనున్నట్లు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ జానపద సంస్కృతి జాతరను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు, మహిళా కోలాటం బృందాలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక కళాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారని తెలిపారు. కళాకారులు, కళాప్రియులు ఈ కార్యక్రమానికి హాజరై



జాతరను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతరించిపోతున్న జానపద కళలకు అడ్డుకట్ట వేయడం, కనుమరుగవుతున్న పల్లె వాతావరణం, సహజ జీవనశైలిని కాపాడడమే ఈ జాతర ప్రధాన ఉద్దేశమని వలస సుభాష్ వివరించారు. ప్రజల జీవితాల నుంచి సహజంగా పుట్టిన కళలే జానపద కళలని, వాటిని ప్రదర్శించి ప్రతిబింబించడమే ఈ జిల్లా స్థాయి జానపద సాంస్కృతిక జాతర లక్ష్యమని అన్నారు. అశేష అనుభవం, కళా నైపుణ్యంతో కళాకారులు తమ ప్రతిభను చాటే ఈ మహా జాతరకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, ఈ కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసం 9440988001 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తా

### సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

### మెలిగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్



**సదాశివపేట డిసెంబర్ 19(జనం సాక్షి)** మండలంలోని మెలిగిరి పేట గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని గ్రామ నూతన సర్పంచ్ షాబుద్దీన్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో హామీల మేరకు తన సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. సదాశివపేట మండల పరిధి మెలిగిరిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ గ్రామంలో మూడు నూతన బోర్లు వేయించారు. గ్రామంలోని హనుమాన్ మందిర్ వద్ద, ఎస్సీ కాలనీలో, మైనార్టీ ప్రాంతంలో మూడు బోర్లను శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ నడి మధ్యన బొడ్రాయి వద్ద ప్రహరీ నిర్మించడం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సర్పంచ్ షాబుద్దీన్ ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణస్వీకారానికి ముందే ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందనియం అన్నారు. సర్పంచి కి గ్రామస్థుల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని మనస్ఫూర్తిగా కోరారు.



## రైతుల ఇబ్బందుల దృశ్య సర్వేయర్‌ను నియమించండి

**- కల్వకుర్తి ఆర్డీఓకు వినతి పత్రం అందజేత**

**ఊర్కొండ డిసెంబర్ 19, ( జనం సాక్షి)** కల్వకుర్తి డివిజన్ పరిధిలోనీ ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయంలో రైతుల ఇబ్బందుల దృశ్య సర్వేయర్ ను నియమించాలని ఊర్కొండ మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రోజు కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఎంపీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర్కొండ తహసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ లేనందున రైతులు,పొలం పట్టదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే ఊర్కొండ మండల తాహసిల్దార్ కార్యాలయానికి సర్వేయర్ ను నియమించాలని ఈ సందర్భంగా కోరారు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన సర్పంచును సన్మానం చేసిన మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్



**అమరచింత జనం సాక్షి డిసెంబర్ 19** మండలం లో చంద్రగడ్ గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి శశికళ కుర్మా రెడ్డి పార్టీ అభ్యర్థులు ను వార్డ్ మెంబర్లు గా గెలిచి నా అద్భుత విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం రోజు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ మాజీ ఎంపీపీ బాల్ రెడ్డి సీనియర్ నాయకులు నాగభూషణం గౌడు బి ఆర్ ఎస్ నాయకులు జములన్న ధర్మారెడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణీలకు అంబాసిడర్స్‌గా దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట డిసెంబర్ 19 (జనం సాక్షి):** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యం లో భేటి బచావో-భేటి పఢావో పథకం అమలులో భాగంగా నేషనల్ లెవెల్ లో వివిధ క్రీడలలో గెలుపొందిన అమ్మాయిలు అంబాసిడర్ గా ధరఖాస్తు చేసుకోవాలని ఇంఛార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేష్ శెట్టి తెలిపారు. నేషనల్ స్థాయిలో గెలుపొందిన అమ్మాయిలు ధరఖాస్తులను జిల్లా యువజన క్రీడ శాఖ కార్యాలయంలో ఈ నెల 30 తారీఖు వరకు ధరఖాస్తులు సమర్పించవలెనని తెలిపారు.

## దళారులకు పూజ్యం... రైతన్నలకు అవమానం

తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని, సీసీఐ కొనుగోళ్లలో పారదర్శకత తీసుకురావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లలిత ఉమామహేశ్వర కాటన్ మిల్లులో జరుగుతున్న వివక్షను ప్రశ్నించిన రైతులపై దళారులు గొడవలకు దిగుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మిల్లు యాజమాన్యం డీసీఎం దళారులను రెచ్చగొట్టి రైతులపైకి పంపిస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ‘100 వీకెండ్ వండర్’ పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్

విద్యార్థులు, కుటుంబాలు వారాంతాల్లో వెళ్లేందుకు కొత్త ప్రదేశాలను అన్వేషిస్తుం టారని, ఈ నేపథ్యంలోనే 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పెద్దగా తెలియని జలపా తాలు, పురాతన దేవాల యాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని పేర్కొన్నారు. నేచర్, వైల్డ్ లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ వంటి 10 విభాగాల్లో ఎంట్రీలు పంపవచ్చని అన్నారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫొటోలు, 60 సెకన్ల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్లో పేర్కొన్న గూగుల్ ఫామ్ లేదా సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు ఫస్ట్ ప్రైజ్ రూ.50 వేలు, సెకండ్ ప్రైజ్ గారూ.30 వేలు, థర్డ్ ప్రైజ్ గారూ.20 వేలు అందిస్తామన్నారు. కన్సోలేషన్ బహుమతు లుగా హరిత హోటల్స్ లో ఉచిత బస కల్పిస్తారని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5లోపు ఎంట్రీలు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కొరకు పాదయాత్ర...



**చిలప్ చేడ్/19డిసెంబర్/జనంసాక్షి :** మండలంలోని బండపోతుగల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీరన్నగారి లక్ష్మి ప్రవీణ్ రెడ్డి ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి రామయ్యగారి రజిత బాల్ రెడ్డిపై 3 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అయితే తమ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా విజయం సాధిస్తే పాదయాత్ర చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కుకున్నట్లు తెలిపారు. దానిలోని భాగమే శుక్రవారం కాంగ్రెస్ నాయకులంతా కలిసి బండపోతుగల్ గ్రామంలోని పోలేరమ్మ ఆలయం నుండి 70 మందికి పైగా నాయకులు కౌడిపల్లి మండలంలో ప్రసిద్ధి గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లి అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ సర్పంచ్ పై అభిమానాన్ని చాటుకున్నారు.

## కొత్తకొండ గ్రామ నూతన సర్పంచ్ రమ రమేష్‌కు జెఎస్ఆర్ అభినందనలు

**హుస్నాబాద్ డిసెంబర్ 19 జనం సాక్షి:** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామ బీజేపీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన సిద్దమల్ల రమ రమేష్ గారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనపురెడ్డి సురేందర్ రెడ్డి జెఎస్ఆర్‌ని కన్నారం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన సిద్దమల్ల రమ రమేష్‌ని శాలువతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ నాయకులు కంకల సదానందం, పయ్యావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రుణం తీర్చుకుంటా ఇటికేపల్లి నూతన సర్పంచ్ రాజు

**రాయికోడు,డిసెంబర్ 19,(జనం సాక్షి)**



ఇటికేపల్లి సర్పంచ్ గా నన్ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని ఇటిక పల్లి గ్రామ నూతన సర్పంచ్ తమ్మలి రాజు (బిఆర్ఎస్) స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల రుణం మరువలేనిది అన్నారు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఇటికేపల్లి గ్రామాన్ని రాయికోడు మండలంలోనే ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజా



**సంగారెడ్డి, డిసెంబర్ 19( జనం సాక్షి) :** కంది మండలం కాశీపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కృష్ణగౌడ్ నివాసంలో బ్రహ్మశ్రీ గంగాధర్ శర్మ గురుస్వామి నిర్వహణలో హరిహర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భజన బృందం వారి భక్తి పాటలతో అయ్యప్ప స్వామికి అభిషేకం, అలంకరణ, దివ్య మహా పడి పూజను ఘనంగా జరిపించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు ప్రకాష్, శ్రీశైలం, పరమేశ్వర్ గౌడ్, మెహన్, శేఖర్ స్వాములతో పాటు సతీష్ గౌడ్, మధుకర్ గౌడ్, సందీప్ గౌడ్, అయ్యప్ప స్వాములు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కడవేరుగు కాంగ్రెస్ నుంచి పలువురి బహిష్కరణ

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 19 :**
కడవేర్గు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికలో ఇతర పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు, పార్టీ నియమాలకు వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు కడవేర్గు గ్రామ యూత్ వైస్ ప్రెసిడెంట్ జల్లి శివ, మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎండి. నాజర్ లను బహిష్కరించినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి ల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కడవేర్గు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాలచందర్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు నీరటి విజయ్, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులతో కలిసి జరిపిన సమావేశంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఈ ఇద్దరు వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈరోజు నుండి వారిద్దరికీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.


## ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం

**చిన్న శంకరంపేట డిసెంబర్ 19( జనం సాక్షి)**



చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ముంద్రాతి యాదగిరి కుమారుడు ముంద్రాతి మధుకు గ్రూప్ 3 హెల్త్ డిపార్ట్మెంట్లో అధికారిగా హైదరాబాదులో ఉద్యోగం వచ్చింది. మధు తండ్రి యాదగిరి తో పాటు గ్రామస్తులు మిత్రులు సంతోషిస్తున్నారు.

# బడుగుల లీడర్ కొరవి కృష్ణ స్వామి నీలం మధు




**పటాన్చెరువు డిసెంబర్ 19 (జనంసాక్షి)**
శుక్రవారం కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు. హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయుడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



**- నూతన సర్పంచులు విజయలక్ష్మి నరేష్, చరణ్**

**రాయికోడు, డిసెంబర్ 19,(జనం సాక్షి)**



ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తాము ఎప్పటికీ కృషి చేస్తామని కంజ మాల్చార్ నూతన సర్పంచ్ (కాంగ్రెస్) విజయలక్ష్మి నరేష్, అల్లాపూర్ నూతన సర్పంచ్ చరణ్ (కాంగ్రెస్) లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ 293 ఓట్లతో కంజమల్చార్ సర్పంచ్ విజయలక్ష్మి నరేష్ గెలవగా, 77 ఓట్ల మెజారిటీతో అల్లాపూర్ సర్పంచ్ చరణ్ గెలుపొందారు. తమకు గెలిపించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకుల సహకారంతో తమ గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధిపరిచేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు.

## పాడి రైతు కుటుంబానికి నాగార్జున డైరీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**హుస్నాబాద్ డిసెంబర్ 19 జనం సాక్షి:**
రామవరం గ్రామంలోని నాగార్జున డైరీ సెంటర్‌లో పాడి రైతు రిక్కల శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందడంతో, అతని కుటుంబానికి నాగార్జున డైరీ ద్వారా చేసిన ఇన్సూరెన్స్ మొత్తంగా 40,000 రూపాయలను ఈ రోజు అందజేశారు. ఈ ఇన్సూరెన్స్ మొత్తాన్ని శ్రీనివాస్ రెడ్డి భార్య లక్ష్మీకి, కుమారులు సాయి కిరణ్ రెడ్డి, రాజా శేఖర్ రెడ్డికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగార్జున డైరీ సీఈవో కృష్ణప్రసాద్, డైరీ ఏజీఎం సుధాకర్, ప్రోక్యుమెంట్ ఏజీఎం వెంకటస్వామి పాల్గొన్నారు. అలాగే సూపర్వైజర్లు చంద్రమౌళి, సాంబ రాజు, ఏజెంట్ ప్రకాశ్ రెడ్డి, పాలకేంద్రం సభ్యులైన నూతన సర్పంచ్ బొమ్మ శ్రీశైలం, వార్డు సభ్యుడు పొన్న ప్రవీణ్‌తో పాటు పాడి రైతులు తదితరులు హాజరయ్యారు.



## భక్తిశ్రద్ధలతో శూన్య అమావాస్య పండగ

**ఝరాసంగం,డిసెంబర్19(జనం సాక్షి):**
శుక్రవారం శూన్యం అమావాస్య పురస్కరించుకొని మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ రైతులు శూన్యం పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కుప్పానగర్ గ్రామానికి చెందిన మాలిపట్లోళ్ల కిషన్ రావు పాటిల్. రైతు పంట పొలాల వద్ద ప్రత్యేక వంటలు చేసి చెరుకు గడలు, సైయి జొన్న చొప్పలతో పంట పొలం మధ్యలో చిన్నపాటి గుడిసెలు వేసి రబ్బీలో వివిధ రకాల పంటలు చేతికి అందే సమయంలో లక్ష్మీదేవిని ఆహ్వానించడం కోసం ప్రతియేటా మార్గశిర మాసంలో వచ్చే అమావాస్య రోజున శూన్యం అమావాస్య పర్వదినాన్ని జరుపుకుంటారు. అనంతరం బంధువులతో అక్కడే భోజనాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడికి ఆర్థిక సాయం

**- సేవానిరతను చాటుకున్న బీఆర్ఎస్ నాయకుడు**

**న్యాల్ కల్, డిసెంబర్ 19, (జనం సాక్షి) :**
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ యువకుడికి ఆర్థిక సహాయాన్ని అందించి సేవా నిరతను చాటుకున్న బీఆర్ఎస్ నాయకుడు. న్యాల్ కల్ మండలం డప్పూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ (38) పటాన్ చెరు సమీపంలోని ఇస్నాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ క్షతగాత్రుని బీదర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో లక్ష్మణ్ గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు హుమ్నాబాద్ శివరాజ్ ఆసుపత్రికి చేరుకొని కొంతమేరకు ఆర్థిక సాయం అందించారు. ఆరోగ్యం కోలుకునేం తవరకు తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు వివరించారు.



# కాంసానిపల్లి ఉప సర్పంచుగా పోల జితేందర్



**అచ్చంపేట. ఉప్పునుంతల డిసెంబర్ 19 (జనం సాక్షి)** : మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఉప సర్పంచ్ ఎన్నికలు అదే రీతిలో జరిగాయి. ఉప్పునుంతల మండలం కాంసానిపల్లి ఉప సర్పంచుగా యువకుడు పోల జితేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణాధికారి సమక్షంలో నూతనంగా ఎన్నికైన సర్పంచు లలిత అధ్యక్షతన వార్డు సభ్యులు ఏకగ్రీవంగా జితేందర్‌ను ఎన్నుకున్నారు. వార్డు సభ్యులు చేతులెత్తి ఎన్నుకోవడంతో ఉప సర్పంచు ఎన్నిక లాంఛనంగా ముగిసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచు పోల జితేందర్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గంతో కలిసి మెలిసిగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతానన్నారు. పిన్న వయస్కుడైన తనను గ్రామ ప్రజలు, పెద్దలు, ఓటర్లు తనను ఆదరించి వార్డు మెంబర్‌గా, ఉప సర్పంచుగా ఎన్నుకున్నందుకు వారికి శిరస్సు వంచి నమస్కారాలు తెలుపుతున్నానన్నారు. భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకుని అందరి సహకారంతో ముందుకు సాగుతానన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు వెనక్కి తీసుకోవాలి

బస్సుల కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని వార్తగా వెలుగులోకి తీసుకు వచ్చినందుకే, మీడియా కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు చర్య అని జర్నలిస్టు సంఘాల నాయకులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించడం జర్నలిస్టుల విధి అని, ఆ విధిని అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానం అని వారు పేర్కొన్నారు. జిల్లా జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రభుత్వ కార్యక్రమాలను బహిష్కరిస్తామని, జర్నలిస్టులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు.

**మీడియా జోలికి వస్తే సహించేది లేదు**

నారాయణపేట జిల్లా జర్నలిస్టులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టడం ద్వారా భయపెట్టాలని చూస్తే ముకుమ్మడిగా ఉద్యమిస్తామని జర్నలిస్టు సం ఘాల నాయకులు కోయిలకొండ నారాయణరెడ్డి, ఆనంద్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఏ రాజకీయ పార్టీతోనూ, ఏ సంఘంతోనూ సంబంధం ఉండదని, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధిగా మాత్రమే జర్నలిస్టులు పనిచేస్తారని వారు తెలిపారు. మీడియాను అణచివేయా లని ప్రయత్నిస్తే అది ప్రజల గొంతును నొక్కే ప్రయత్నమేనని, అలాంటి చర్యలకు జర్నలిస్టులు తగిన రీతిలో సమాధానం ఇస్తారని హెచ్చరించారు.

## రెండు బైకులు ఢీ

**- ఇద్దరికీ తీవ్ర గాయాలు..**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 19:** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలోని ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద ఎదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక వివరాల ప్రకారం దొమ్మాట గ్రామానికి చెందిన జడ మహేష్, చేర్యాల విద్యుత్ ఆఫీసులో పనిచేస్తున్న చందు గా గుర్తించారు. స్పందించిన స్థానికులు చికిత్స నిమిత్తం చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు.



## మహిళా అదృశ్యం.. కేసు నమోదు



**ఉర్కొండ డిసెంబర్ 19, ( జనం సాక్షి)** మహిళ తో పాటు కూతురు అదృశ్యమైన సంఘటన మండలంలోని చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ దేవ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లవెల్లి గ్రామానికి చెందిన అంతారం కురుమయ్య , చిలువేరు గ్రామానికి చెందిన స్వప్నతో వివాహం జరిగింది. వీరికి హర్షవర్ధన్ కొడుకు, మైథిలి కూతురు ఉన్నారు. దంపతులు ఇద్దరు మండల కేంద్రానికి సమీపంలోని ఎన్టిటి కాటన్ మిల్ సమీపంలోని సుధాకర్ రెడ్డి వ్యవసాయ పొలంలో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. 17వ తేదీ నుండి తన భార్య స్వప్న కూతురు మైథిలి ఇద్దరు కనిపించడం లేదని తనకు తెలిసినవారు, బంధువులను విచారించినచో జాడ తెలియలేదని, తన భార్య మేన బావ నరసింహ పై అనుమానం ఉందని భర్త అంతారం కురుమయ్య ఫిర్యాదులో పేర్కొన్నారని ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

## ఎమ్మెల్సీ చల్లాను కలిసిన నూతన సర్పంచి ఆర్‌వి శేషు



**మానవపాడు, డిసెంబర్ 19 (జనం సాక్షి )**

అలంపూర్ నియోజకవర్గం.. ఉండవెల్లి మండలం, కలుగొట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ శేషు ని మరియు ఎర్రవల్లి మండలం కోదండపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బోయ రజిని నివార్డ్ సభ్యులను ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, పూల బొకేతో అభినందించారు మిఠాయి తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నారాయణ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గట్టు, డిసెంబర్ 19 (జనం సాక్షి)** గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని తుమ్మల చెరువు గ్రామానికి చెందిన నాయకులు బోయ శివరాజ్ తండ్రి నారాయణ గుండె పోటు మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటనే మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ రాజు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ నారాయణ పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు రామకృష్ణ రెడ్డి, సంతోష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు పార్టీ నేతల సత్కారం

**హుస్నాబాద్ డిసెంబర్ 19 జనం సాక్షి:**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. మోత్కులపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎలుపుగొండ కొమురమ్మ%-%రవీందర్, పొట్లపల్లి గ్రామ సర్పంచ్‌గా రాచపల్లి శ్రీనివాస్, అలాగే వార్డు సభ్యులుగా కందరవు భాగ్యలక్ష్మి, నాంపల్లి శంకర్‌లు గెలుపొందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కిమ్స్ విద్యాసంస్థల అధినేత డా. పెరియాల రవీందర్ రావు, కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు గార్లు నూతనంగా గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులుగా బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు సూచించారు.

## చేర్యాల నూతన ఎంఈఓగా బైర నరేందర్



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 19:** స్థానిక చేర్యాల మండల విద్యాధికారిగా మండలంలోని వేచరేణి ప్రధానోపాధ్యాయులు బైర నరేందర్ చేర్యాల మండల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించే క్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రధానోపాధ్యాయులు సమస్త ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల ఎంఆర్సి సిబ్బంది, సీఆర్పిలు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని ఉపాధ్యాయులందరూ అభినందించారు. ఈ సందర్భంగా బైర నరేందర్ మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ, ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు కృషి చేస్తానని తెలిపారు.